


డిసెంబరు నెలలో ఒక ఉదయం వేళ సుమారుగా ఎనిమిది గంటలవుతోంది. చిరు చలి తెరలు వాతావరణాన్ని ఇంకా వదల్లేదు.

నేషనల్ హైవే నంబర్ ఫైవ్‌లో, లోడుతో ఉన్న ఒక లారీ, బరంపురం నుంచి వస్తూ, ఇచ్ఛాపురం వైపున ( ఆంధ్రప్రదేశ్‌లో ) ఉన్న ఆంధ్ర చెక్‌పోస్ట్ గేటు దగ్గరకు వచ్చి, అంతకుముందే అక్కడ ఆగి ఉన్న పెట్రోలు టాంకర్ వెనకాల ఆగింది. లారీ కాబిన్‌లోంచి పుస్తకంతో డ్రైవరు దిగాడు. వేగంగా పాకలోకి వెళ్ళి చెకింగు గుమాస్తా బల్ల మీద పుస్తకం పడేసి నుంచున్నాడు.

చెకింగు గుమాస్తా తన మఫ్లరును సరి చేసుకుని, తాపీగా సిగరెట్టు తీసి అంటించుకుని, డ్రైవరు వైపు చూస్తూ అడిగాడు.

''ఎక్కడ్నుంచేటి?''

డ్రైవరు చాలా టూకీగా సమాధానం చెప్పాడు.

''బరంపురం''

''లోడేటి?'

''సెవ్‌పొడరు.''

''ఎంత లోడు?''

''వే బిల్లులో ఉంది.''

కత్తె విరిచినట్లు వేగంగా వస్తున్న సమాధానాల్ని చూసి గుమాస్తా డ్రైవరు ముఖంలోకి పరిశీలనగా చూశాడు. డ్రైవరుకు పాతికేళ్ళకంటే ఎక్కువ వయసుండదు. వదులు కాకి పాంటూ, వదులు కాకీ చొక్కా, నెత్తిన తిరపతి టోపీ—వీటితో అతను కొంచెం విచిత్రంగా ఉన్నాడు. రంగు చామన చాయ.

గుమాస్తా రోడ్ వైపు చూస్తూ, 'అరే పట్నాయక్, చీకుతో లోడ్ చెక్ చెయ్యరా'' అన్నాడు ( 'చీకు'—ఇంగ్లీషు 'సీకర్'; ఒక కొసన సూదిగా ఉంటూ, సుమారు గజమున్నర పొడుగు ఉండే ఇనుప గొట్టం )

రోడ్డు మీద, చీకు మీద గడ్డం ఆనించి నుంచున్న ఆ పట్నాయక్ అన్నవాడు, ''యస్ సార్'' అంటూ నడిచి, లారీ ఎక్కి, దాని మీద కప్పిన టార్పాలిన్‌ను ఒక పక్కన పూడదీసి లోపలికి చూశాడు. అన్నీ దేవదారు చెక్క కేసులు.

వాడు తన 'చీకు' తో పొడుస్తూ అంతటా పరీక్షిస్తున్నాడు.

క్లీనరు కూడా కిందికి దిగాడు. చేతులు కట్టుకుని కాబిన్‌ను ఆనుకుని నించుని పాక వైపు చూస్తున్నాడు. అతను కూడా వదులు కాకీ పాంటే వేసుకున్నాడు. కానీ చొక్కా మాత్రం మాసిన తెలుపు. అతనికూడా నెత్తిన తిరపతి టోపీ ఉంది. వయసు ఇరవై ఏళ్ళుండవచ్చు. మొహం డ్రైవరు మొహం కన్న పరిష్కారవంతంగా ఉంది.

చెక్కింగు పూర్తి చేసుకుని పట్నాయక్ కిందికి దిగగానే క్లీనర్, విడిపోయిన టార్పాలిను తాళ్ళను మళ్ళీ యథాస్థానాలుగా హుక్కులకు కట్టడంలో నిమగ్నమయ్యాడు. పట్నాయక్ పాకలో కొచ్చి గుమాస్తాతో "కుచ్ బీ నహీ సాబ్" అన్నాడు.

పాకలో అంతవరకూ వే బిల్లును పరిశీలిస్తున్న గుమాస్తా తలెత్తి బండి దగ్గరున్న క్లీనరు పడుతున్న అవస్థ చూసి "ఏట్రా పట్నాయక్, యీళ్ళకి బుర్రల్లో కండ లేదు గోనాలు గడ్డలు మొలవలేదు. అసలీళ్ళకి డ్రైవింగు లైసెన్సులున్నయ్యంటావు?" అన్నాడు.

పట్నాయక్ మృదువుగా నవ్వాడు కాని, టేబిలు దగ్గర నుంచున్న డ్రైవరు చురుగ్గా చూశాడు గుమాస్తా వైపు. అతని ముఖంలో అతృత వ్యక్తమయింది.

రోడ్డుమీదున్న పెట్రోల్ టాంకర్ స్టార్ట్ అయింది. దానికి తోవ ఇవ్వటం కోసం గేటు గార్డు గేటు ఎత్తాడు.

డ్రైవరు హఠాత్తుగా గుమాస్తా చేతిలోంచి వే బిల్ బుక్ను ఇంచుమించు బలవంతంగా లాగేసుకుని వేగంగా తన లారీ దగ్గరకు పరుగెత్తాడు డ్రైవరూ. క్లీనరూ చటుక్కున లోపలికి ఎక్కారు. రెప్పపాటు కాలంలో—గేటు ఎత్తి ఉండగానే—పెట్రోల్ టాంకు వెనకాలే—ఈ లారీ కూడా గేటు దాటేసింది! రెండో క్షణంలో టాంకరును దాటేసి ముందుకు దూసుకు పోయింది.

గుమాస్తా తెల్లబోయాడు. హడావుడిగా లేచి బయటికి పరుగెత్తాడు. "లంజా కొడుకులు. గంజాయి ఆకో, గన్నో దాటించేస్తున్నార్రా. నక్సలైట్లో ఏటో! వాకపలికి అళ్ళద్దరినీ సూసిన కాన్నుంచీ డవుట్ పుడతానే ఉంది. ఏరా పూలీ, బాడీ అంతా సరింగా చెక్ సేసినావా?"

పట్నాయక్ కంగారుగా "హా హా సాబ్" అవన్నీ చూపుకేసునే సార్" అన్నాడు.

రెండు మూడు నిముషాలు గడిచాయి. గుమాస్తా అందర్నీ వరుసబెట్టి తిడుతున్నాడు. ఇంతలో బరంపురం వైపు నుంచి ఇంకో లారీ వచ్చి ఆగింది. గుమాస్తా ఆ లారీ వే బిల్లు మీద సంతకం చెసి డ్రైవరుతో, "ఏ. ఏ. ఒ. ఎనిమిదీ డబ్బై ఎనిమిది బండి తప్పించుకుని పారెళ్ళి పోనాడు. అన్ని చెక్ చెయ్యి. గంజాయి దాటేస్తున్నాడు. ఇచ్ఛాపురం సమితి ఆఫీసుల సి. టి. వో. గారున్నాడు. ఆయనో నెపి ఎల్లిపో. నాకు నువ్వు యాపారాలెయ్యొద్దులే" అన్నాడు. మరుక్షణంలో ఈ లారీ బ్రహ్మాండమైన వేగం అందుకుంది.

• • •

ఈ లారీ వాడు రెండున్నర మైళ్ళు ప్రయాణం చెసి, మొదటి ఆంధ్రగ్రామం ఇచ్ఛాపురం చేరి అక్కడ సి. టి. వో. కు విషయం చెప్పి తన దోవన తాను వెళ్ళి పోయాడు.

ఇంక సి. టి. వో. దెబ్బ తిన్న పులిలాగా విజృంభించాడు. అక్కడి నుంచే ఇచ్ఛాపురం పోలీస్ స్టేషన్కు ముందుగా ఫోన్ చెసి, తర్వాత తను వెళ్ళి యస్. ఐ. కి. తెలిపాడు. ఇద్దరూ హడావుడిగా సెంటరుకు వచ్చేటప్పటికే, అప్పటికి పావు గంట క్రితమే ఆ లారీ దూసుకు పోయిందని అక్కడున్న జూనియర్ కాలేజీ కుర్రాళ్ళు చెప్పారు ఆ లారీ సోంపేటకు వెళ్ళే లోపల అటు రాజపురం వైపు గాని, ఇటు జరడావైపు గాని వెళ్ళే ఆస్కారం లేదని తీర్మానించుకుని, ఇద్దరూ హడావిడిగా పోలీస్ స్టేషన్కు వచ్చారు. యస్. ఐ., సోంపేట ఎస్.ఐ. కు వైర్లెస్ మెసేజ్ పంపించాడు.

ఈ సమయానికి తప్పించుకుపోయిన ఏ. ఏ. వో. ఎనిమిదీ డెబ్బై ఎనిమిదీ లారీ, ఇచ్ఛాపురానికి ఎనిమిది మైళ్ళ దూరంలో ఉన్న జాడుపూడిని దాటేసింది. సోంపేట రైల్వే స్టేషన్ వైపు శరవేగంతో వెళ్ళిపోతూంది.

• • •

సోంపేట పోలీస్ స్టేషన్లో మెసేజీ అందుకున్న అక్కడి యస్. ఐ., హడావుడిగా బయల్దేరి, ఏ. ఎస్. ఐ. ను, నలుగురు కానిస్టేబిల్సునూ వాన్లో ఎక్కించుకుని, రెండున్నర మైళ్ళు ప్రయాణం తర్వాత సోంపేట స్టేషన్ దగ్గరున్న లెవెల్ క్రాసింగ్ చేరాడు. కొంత తర్జన భర్జన అయిన తర్వాత వాళ్ళు తమ వాన్ను లెవెల్ క్రాసింగ్కు అడ్డం పెట్టారు. పూళ్ళొకొచ్చె రోడ్డుకు (తాము ఇపుడు ప్రయాణం చేసిన రోడ్డుకు) అడ్డంగా ఆ బలగమంతా నిలబడ్డారు. ఎస్. ఐ. తన వాచీ చూసుకున్నాడు. ఎనిమిదీ ఇరవై.

హఠాత్తుగా దూరం నుంచి అమిత వేగంగా వస్తూన్న లారీ యస్. ఐ. కంట బడింది. అతను తన బలగాన్ని హెచ్చరిస్తూ "ఎలర్ట్" అన్నాడు.

లారీ రోడ్డు చీలికను సమీపించింది. డ్రైవర్ కళ్ళు లెవెల్ క్రాసింగ్ వైపు ఉన్నాయి. లారీ వేగం కొద్దిగా తగ్గినట్టు తగ్గింది. మరుక్షణంలో రెట్టింపయింది. లెవెల్ క్రాసింగు వైపు తిరక్కుండా లారీ తిన్నగా సర్రున దూసుకు వచ్చింది. ఒక్కుమ్మటుగా దానికి దోవ ఇస్తూ పోలీసులు రోడ్డుకు అటూ ఇటూ పరుగెత్తారు. ఒకళ్ళిద్దరు కింద పడ్డారు. వాళ్ళు లేచి, దులుపుకుని చూసే టప్పటికే, లారీ రెండు ఫర్లాంగుల దూరంలో టర్నింగ్ తిరుగుతూ కనిపించింది.

ఎస్. ఐ. కళ్ళు చింత నిప్పులయ్యాయి. గర్జిస్తూ అన్నాడు "మర్డర్ అటెంప్ట్ చెస్తాడా, లంజా కొడుకు. వీడి తోలు తియ్యాలివ్వాళ" మరుక్షణంలో పోలీసువాను పోలీసు బలగంతో లారీని వెంబడిస్తూ మళ్ళీ సోంపేట పూళ్ళోకే వస్తూంది. ఎస్. ఐ. కోపాన్ని పెంచడానికా అన్నట్టు వాను కాలేజీ బిల్డింగు దగ్గరకు వచ్చేటప్పటికి, అప్పుడె రోడ్డెక్కిన కర్ర పెండలం బళ్ళు నాలుగు వానుకు ఎదురొచ్చాయి. అక్కడే కల్వర్టు. సైడుకి దిగడానికి వీల్లేకుండా పక్కనే చెరువు. వాను ఆగక తప్పలేదు. రెండు నిముషాల తర్వాత అది మళ్ళీ బయలుదేరింది.

పోలీస్ స్టేషన్ దగ్గర ఏ. ఎస్. ఐ. ను దించి వేస్తూ అన్నాడు ఎస్. ఐ. "ముందుకు పలాసకు, మందసాకు, వెనక్కి ఇచ్ఛాపురానికి మెసేజస్ కొట్టు నువ్వు ఇక్కడే ఉండు. నేను ఆ రాస్కెల్ను ఛేజ్ చెస్తాను" వెంటనే వన్ బయలు దెరింది.

అప్పటికే లారీ పూరు దాటుకుని వెళ్ళిపోయి, మూడు మైళ్ళ అవతల పరుగు తీస్తూంది.


* * *

బారువ టర్నింగ్ దగ్గరకొచ్చింది లారీ. నాన్సెన్స్. . .!'—బారువ వైపు మలుపు తిరక్కుండా హఠాత్తుగా కుడివైపు తిరిగి రయ్ మని పరుగెత్తింది. దానిక్కారణం, బహుశా దూరాన ఉన్న బారువ గ్రామంలోకి వెడితే ఆ పైన వెళ్ళేందుకు సముద్రమే ఉందన్న దృష్టి డ్రైవరుకు ఉండడం అవ్వవచ్చు. లేదా అనాలోచనన్నా అయి ఉండాలి.

లారీ, నాలుగు మైళ్ళ ప్రయాణం తర్వాత బారు లెవల్ క్రాసింగును దాటి, ఇందాకటి నేషనల్ హైవేలో ప్రవేశించి పలాసవైపు దూసుకు పోతూంది. ఈలోగా ఒక కోడి చక్రాల కిందపడి పచ్చడై పోయింది.

మళ్ళీ లెవల్ క్రాసింగు దాటింది లారీ. ఎయిర్ హారన్ మీద నుంచి డ్రైవర్ చెయ్యి తీస్తున్నట్లు లేదు, అది చెవులు చిల్లులు పడేగా ఏక మోతగా మోగుతూంది. రెండు ఫర్లాంగులు మందంగా వెడుతున్న చెరుకుబళ్ళవాళ్ళు హడావుడిగా కిందకు దూకి, బళ్ళను రోడ్డు పక్కకు బలవంతంగా మళ్ళిస్తున్నారు. అక్కడికీ లారీ అదురుడికి ఒక బండి ఎడ్లు బెదిరి, బండిని పక్కని కందకంలోకి ఈడ్చేసాయి.

మహేంద్ర తనయ నదిని దాటింది లారీ. శాసనాం దగ్గర కుడివైపుకు మలుపు తిరిగి ఉంటే మందాస మీదుగా అది పర్లాకిమిడి వెళ్ళేదే. బహుశా దాని

రా మ తీ ర్థ బ్రా హ్మి ఆ యి ల్

స్పెషల్ నం. 1 జిడ్డు

చుండ్రు, జుట్టు రాలిపోవుటను నివారించే ఒక అమూల్యమైన ఔషధీకృతమైన తలనూనె. ఇది విలువయైన అనేక దినుసులతో శాస్త్రీయంగా తయారు చేయబడినది. మెదడును చల్లబరచి ఆరోగ్యాన్ని అభివృద్ధి పరచి, సుఖనిద్ర నిస్తుంది. శరీర మర్దనకు మిక్కిలి ఉత్తమమైనది. ప్రతివారికి అన్ని ఋతువుల లోను ఉపయోగమైనది.

ప్రతి చోట లభిస్తుంది

శ్రీ రా మ తీ ర్థ యో గా శ్ర మం

దాదర్, సెంట్రల్ రైల్వే, బొంబాయి-400 014. ఫోన్ : 442899

కథ కూడా ఇక్కడితో ఆగిపోయి ఉండేదేమో. అట్లా కాకుండా అది తిన్నగానె పరుగెత్తింది. ఎదురొచ్చిన ఎస్. ఆర్. ఎమ్. టి. వాళ్ళ ఎక్స్‌ప్రెస్ బస్సు, రెండు మూడు ట్రక్కులు ఇంచుమించుగా ప్రమాదం నుంచి బయటపడి తప్పించుకుని వెళ్ళి పోయాయి.

* * *

పోంపేట నుంచి మెస్సేజి వచ్చె సమయానికి పలాస పోలీస్ స్టేషన్లో వైర్‌లెస్ ఆపరేటరూ, గార్డ్సూ తప్ప ఇంకెవ్వరూ లేరు ఎస్. ఐ. అప్పటి పూట్లోనే లేడు. వైర్‌లెస్ ఆపరేటరు పరుగెత్తుకుంటూ వెళ్ళి, నిద్ర పోతున్న ఏ. ఎస్. ఐ. ని లేపి మెస్సేజి చెప్పాడు. అతగాడు ఇంకో ఇద్దరు కానిస్టేబిల్స్‌ను నిద్రలోంచి లేపాడు. ఇంత హడావుడి జరిగి వాళ్ళందరూ రోడ్డు మీదికి వచ్చారో లేదో, వాళ్ళ కళ్ళ ముందు నుంచె ఆ లారీ పరుగున దూసుకుని పోయింది! రోడ్డు మీదున్న ఇద్దరు స్కూటరిస్టులు పక్కకు అదిరిపడి తమ కర్రలు విసిరేస్తున్నారు.

ఆదరాబాదరా ఏ. ఎస్. ఐ. తన స్టేషన్‌కు పరుగెత్తాడు. జరిగిన విషయాన్ని, జరగవలసిన విషయాన్ని మెసేజిగా అతగాడు జరిగిన విషయాన్ని ముందుకు నౌపడా, టెక్కలి, పలియాపుట్టిలకు వెనక్కు పోంపేటకు పంపించాడు.


* * *

లారీ పూండి లెవెల్ క్రాసింగును చేరింది. రోడ్డు అక్కడ నాల్గు నాలుగు దారులుగా చీలింది. ఎందుకనోగాని డ్రైవరు నౌపడా, టెక్కలి వెళ్ళే రెండు తిన్నని మార్గాల్నీ వదిలి, కుడివైపుకు పాలియా పుట్టికి మార్గం పట్టి వన్నెండు మైళ్ళ ప్రయాణానికి సిద్ధపడ్డాడు. అక్కడ లెవెల్ క్రాసింగును దాటుతున్నప్పుడు లారీ వేగానికి, లారీ లోపల ఎగిరి పడిన చెక్క పెట్టెల చప్పుడుకు గేట్ మాన్ నివ్వెరపోయి చూస్తూ ఉండిపోయాడు. ఆ తర్వాత ఒక చోట నెత్తిన చోడి గడ్డి మోపుతో వస్తున్న ఒక ఆడమనిషి గబగబా పక్కకు తప్పుకో బోయి, గడ్డి మోపు కింద పడగా, పక్కనున్న తన కొడుకుతో "ఏట్రా ఇది, ఈడి ఒళ్ళుకు పుట్టుంం గానెక్కేసినాదేంటి, ఎద్దుచ్చినాగ జయ్ మని పారిపో పోతున్నాడు?" అంది.

ఇంతవరకూ జరిగిన మూడు మైళ్ళ ప్రయాణంలోనూ డ్రైవరుకు బాగా అనుకూలించిన అంశమేమిటంటే, ఆ ఐదారు లెవెల్ క్రాసింగుల్లో దేని దగ్గరా ఏ గేటూ వేసి ఉండక పోవటం!

* * *

పాలియాపుట్టి అనేది ఆంధ్ర—ఒరిస్సా సరిహద్దుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గ్రామం. ఆ పోలీస్ స్టేషన్ ఎస్. ఐ. అయిన సూర్యరాజు కొంతకాలం సైన్యంలో పని చేసి వచ్చినవాడు అతన్ని జీర్ణించుకో పోయిన అంతులేని గుండె ధైర్యం, కర్తవ్య పరాయణతలను చూసి అతని పైవాళ్ళు ఈర్ష్య పడుతుంటారు. ఒకప్పుడు మహేంద్ర పర్వతం దిగువన ఉన్న గొప్పిలి, గోపన్నపురం, భోగాపురం వగైరా ఆంధ్ర గ్రామాల్లో భయోత్పాతాన్ని సృష్టించిన ఒక చిరుతను ఒంటరిగా




చంపి గలిగినందుకు అతనికి ప్రభుత్వం ప్రత్యేక బంగారు పతకాన్ని ఇచ్చింది కూడా.

పలాస నుంచి మెసేజి అందగానె సూర్యరాజు స్టేషన్లో ఖాళీగా పడి ఉన్న ఇనుప కమ్మీలని, వాలుగింటిని గబగబ, స్టేషనుకు ఎదురుగా, రోడ్డుకు అడ్డంగా పేర్చి వాడు. స్టేషన్లో ఉన్న కానిస్టేబిల్స్ అందర్నీ గన్స్‌తో సిద్ధంగా గుమ్మంలో నుంచొని ఉండమన్నాడు. తాను ఏ. ఎస్. ఐ. తో బాటు రివాల్వర్ లోడ్ చేసుకున్నాడు. ఇద్దరూ, కలిసి లారీ వస్తున్న దిక్కులో అర పర్లాంగు దూరం నడిచి, రోడ్డుకు చెరొక వైపుకు తప్పుకున్నారు. కొత్తగా నాటిన కానుగ మొక్కలకు వేసిన కంచె మాటున 'పొజిషన్' తీసుకున్నారు. ఎస్. ఐ. తన వాచీ చూసుకున్నాడు. తొమ్మిదీ.

పది నిమిషాలు గడిచాయి. ఎస్. ఐ. అసహనంగా తన జేబులో నుంచి సిగరెట్ పాకెట్ తియ్యబోయాడు. దూరంగా హఠాత్తుగా టర్నింగు తిరిగిన లారీ కనిపించింది. సిగరెట్ పాకెట్ అమాంతం ఎటో ఎగిరి పోయింది. అతని వేళ్ళు రివాల్వరు ట్రిగ్గర్ మీద క్రమంగా బిగుసుకుంటున్నాయి.

పది పన్నెండు పదిహేను పద్దెనిమిది... సెకన్లు గడుస్తున్నాయి. లారీ వచేస్తోంది. ఎస్. ఐ. దాని టైరును గురి పెట్టాడు వెంటనే గావు కేక పెట్టాడు: "రెడీ వన్ టూ త్రీ ఫైర్!"

రెండు ఆయుధాల శబ్దాలూ ఏకమై ఒకే శబ్దంగా పెద్దగా 'ఢన్' మని గాలిలో ప్రతిధ్వనించాయి.

ఆయుధాలే ముందర పేలాయో టైర్లే ముందర బద్దలయ్యాయో తెలియనంత వేగంగా ముందు చక్రాల్లోని గాలి 'సిస్స్' మన్న శబ్దంతో పోగా, లారీ ఒక్క కుదుపుతో నేలకు కరుచుకు

పోయింది. 'కీచు' మని శబ్దం చేస్తూ లారీ పది గజాలు ముందుకు వచ్చి ఆగి పోయింది.

ఉవేగంతో దూసుకు వెళ్ళారు ఇన్స్పెక్టర్లిద్దరూ. 'హండ్సప్' అన్నాడు ఎస్. ఐ. కిందికి దిగిన డ్రైవరూ, క్లీనరును చుట్టు ముట్టి వాళ్ళను పడిపట్టుకుంటూ స్టేషన్లోకి తీసుకొచ్చారు ఇద్దరూ కలిసి. ఒక కానిస్టేబిల్ వాళ్ళిద్దరి జేబులూ వెదికి వాళ్ళ దగ్గర ఆయుధాలేవీ లేవని నిర్ధారణ చేసిన తర్వాత వాళ్ళ చేతులు వెనక్కు విరిచి కట్టించి బేడీలు వేయించాడు యస్. ఐ.

* * *

మనిషికి ఉండగలిగినంత భయమూ, ఆదుర్దా, కంగారూ అనుమానమూ పెనవేసుకుంటా కొట్టుకు మొగరాలు ఆ డ్రైవర్లూ, క్లీనర్లూ మొహాల్లో చోటు చేసుకున్నాయి. చలి చలిగా కూడా వాళ్ళ కాలర్లు చెమటతో తడిసి పోయి ఉన్నాయి. ఎత్తుగా ఉన్న వాళ్ళ చాతీ ఉద్వేగంతో ఎగిరి పడుతున్నాయి.

ఎస్. ఐ. తన రివాల్వర్‌ను కేసులో పెట్టుకున్నాడు. టేబిల్ ముందు కుర్చీలో కూర్చుని పెన్ తీసి నోట్ బుక్ మీద రాసుకుంటూ కర్కశంగా అన్నాడు: "రాస్కెల్స్, చెక్ పోస్టుల్ని మాయజేసొచ్చేసినారు? పోలీసోళ్ళు కూడా దాటెల్లిపోతరే...? ఎన్ని గుండెలురా. ఎవడి నాకొడుకుల్రా? మీ దుమ్ము లేపేస్తా ఇవ్వాల... ఎక్కడ్నుంచొస్తున్నారేటి?"

ఆ ఇద్దర్లో ఎవ్వరూ మాట్లాడలేదు. ఇద్దరూ తలలు వంచుకుని వణుకుతున్నారు.

"నువ్వు చెప్పండి!" గర్జించాడు ఎస్. ఐ.

"బరంపురం" డ్రైవరు గొణిగాడు.

"సరుకేటి?"

"పౌడరు."

"గంజాయి గానున్నదేటి?... నిజం చెప్పండి నీళ్ళు తాగించేసేగలను. చెప్పం తీయించేగలను."

“లేదు.”

“ఏరోజూకాకపోతే పారిపో ప్రయత్నించలేదా?”

డ్రైవరు సమాధానం లేదు. ఎస్. ఐ. రెట్టించి అడిగాడు. డ్రైవరు ఇంకా సమాధానంలేదు.

ఎస్. ఐ. ఆ పాలో అణిగిపోయిన కోపం మళ్ళీ ప్రవేశించింది. “ఇవ్వాళ చెప్తారేంటి, లంజ కొడుకుల్లారా! మీకు దగ్గరింగబోడియ్యాలా’ అంటూ ఒక్క ఉదుటున లేచి విసవిసా వాళ్ళ దగ్గరికి వచ్చాడు. చాచిపెట్టి డ్రైవరును ఒక్క లెంపకాయ కొట్టాడు. ఆ దెబ్బకు అతను తూలినట్టై వెళ్ళి గది మూల పడ్డాడు. అతని నెత్తి మీద ఉన్న తలంత టోపీ ఎగిరి కింద పడింది. వెంటనే బారెడు జుట్టు, ముడి విడి వీపు మీద పడింది!

ఎవడో కానిస్టేబిల్ “ఆడ గుంట, ఆడగుంట” అని అరిచాడు.

ఎస్. ఐ. మొఖంలో రంగులు మారాయి. రెండు మూడు క్షణాలు డ్రైవరు మొఖంలోకి తీక్షణంగా చూచాడు. చూసి చూసి పక్కనున్న క్లీనరు వైపు తిరిగి అతని తల మీది టోపీని లాగి పారేశాడు.

రిబ్బను చుట్టి వదిలిన జుట్టు బయట పడింది!

బిత్తరపోయాడు ఎస్. ఐ. నాలుగైదు క్షణాల తర్వాత తేరుకుని అన్నాడు ఆశ్చర్యంగా “అమ్మో, మీరు ఆడ గుంటలా?”

“అవును” అన్నట్లు తలూపింది డ్రైవరు.

“మరైతే లోపల జాకెట్లు, చీరలున్నాయేంటి?”

“ఉన్నాయ్”

ఎస్. ఐ. సంజ్ఞ చేయగా ఒక కానిస్టేబిల్ వాళ్ళ చేతుల్లోంచి బేడీలు తీసేశాడు. వాళ్ళిద్దరూ పక్కగా లోపల పాంటూ చొక్కాలను తీసేశారు. పూర్తి స్త్రీ రూపాల్లో ప్రత్యక్షమయ్యారు!

తినమక పడుతున్న ఆవేశంతో ఎస్. ఐ. వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. పది క్షణాల తర్వాత అన్నాడు “మరైతే మీకు డ్రైవింగు లైసెన్సులున్నాయేంటి?”

డ్రైవరు అంది: “లేవు”

ఎస్. ఐ. మొఖంలోకి మళ్ళీ చిరాకు ప్రవేశించింది. “మరింత ఇళ్లకెళ్లాలనుందేటి బండెక్కేవు, హై స్పీడ్ తోలేవు?”

అంతవరకూ పైకి తన్నుకొస్తున్న దుఃఖాన్ని చీరె కొంగు అడ్డం పెట్టుకుని ఆపుకుంటున్న డ్రైవరు, ఏడుపు గొంతుకతో ఆవేశంగా అంది— “అసలు సచ్చిపోవాలనే చూసినాము కాదా బాబూ, కానయితే ఆ ముదనష్టపు ఎదవలు సచ్చిపోనిచ్చినారు కాదు.”

“ఆళ్లెవరు?”

డ్రైవరు గొంతులో ఆవేశం రెట్టింపయింది. “ఆళ్ళా, మాకు శని గొట్టెదవలు. రాచ్చసులు. మేమసలు ఇసకపట్నం వోళ్లం. ఆడోళ్లనమ్ముకుని యాపారం చేసే వోళ్ళు, మమ్మల్ని అమ్మటానికి నిన్న సాయంత్రం ఇసకపట్నం నుంచి సేతులు కాళ్లు కట్టి వదేసి ఈ లారీలోనే బరంపురం తీసుకెళ్ళి పోయినారు. మావేం పాపం సేసుకున్నాము బాబు, ఇట్ల అమ్ముకోడానికి? మాకు మావోళ్లంతా ఉండ కూడా ఈ కర్మేటి బాబా? ఈ అమ్మని చూడండి. ఈ అమ్మ ఇనుకులు వంటులాగాని దొబ్బెంట. ఆడెవడో ముదనష్టపు సచ్చినోడు, ఈ అమ్మ ఫ్రెండంట, సినిమాకు తీసికెళ్తానని మాటచెప్పి తీసుకొచ్చి, ఈ రాచ్చసులకప్పజెప్పేసినాడు. నన్నయితే, మా బాబు పిలుస్తున్నాడు రమ్మనమని ఆడెవడో అట్టుగొచ్చి లారీ ఎక్కించేసినాడు. బరంపురం తీసుకొచ్చేసినరు.”

“ఎట్టా తప్పించుకొచ్చినరు?”

ఆళ్ళ మమ్మల్ని గదిలో తాళ్లతో కట్టేసి వదేసి యేసాలు మార్చుకోని, ఈ కాకి బట్టలేసుకుని, లారీలో పోపుపొడరెక్కించినారు. తర్వాత తలుపు. బయట గొళ్లెంబెట్టి ఎల్లి పుల్లుగ తాగొచ్చినారు. మేమిగా యేలకి కట్లు కొరికేసి తెంపేసుకుని తలుపుపక్క దాక్కుని ఆళ్లురాగానే మీటనడి గొంతులు పిసికేసి వదేసినాము. తాళ్లతో కట్టేసినాము. ఆళ్ల బట్లు మామిట్టుకుని, బిళ్ల బక్కు పుట్టుకుని లారీ ఎక్కి వొచ్చేసినాము. ఈ టోపీలు కూడా ఆళ్లయే” డ్రైవరు హఠాత్తుగా నోటికి కొంగు అడ్డం పెట్టుకుని సన్నగా ఏడవటం మొదలు పెట్టింది.

నోరు తెరుచుకుని వింటున్న ఎస్. ఐ. కి ఒంటిమీద రోమాలు నిక్కబొడుచుకోగా ఆదుర్దాగా అన్నాడు: “ఆ పోటురంగాళ్లు సచ్చినారేటి?”

హఠాత్తుగా క్లీనరు నోరు విప్పింది. పౌరుషంగా అంది. “ఏమడిగారండి, ఇనస్పెక్టర్‌గారూ! మా మానంకన్న వాళ్ళ ప్రాణం ముఖ్యమాండి? అయినా వాళ్ళు చావలేదు లెండి.”

రాజీకొస్తున్న గొంతుతో ఎస్. ఐ. అన్నాడు: “అహా, అది కాదమ్మా, అసలేకేటయినాదని అడుగుతున్నాను. సరయితే అమ్మా, ఇట్టాగ బండి తోలటం ఎప్పని లెలిదా?”

డ్రైవరు ఏడుపు మానేసింది: “అసలు మా బాబు లారీ డ్రైవరు. చిన్నప్పుడే లారీ తోల్టం నేర్పుతున్నాడు సరే. ఇప్పుడు నేర్చుకుంది తప్పే. ఆడోళ్ల అసలు వేసే బల్ల తోలగూడదు. నే పొట్టొచ్చి మాయు సెయ్యగూడదు. పోలీసోళ్లతో నేను పడ కూడదు. ఇయ్యనీ ఎందుకు సేసినాము బాబు? మానం, మానం కోసం గాదా! మానం పోయినాక ఆడదానికేటున్నాది బాబా? అంత కన్న సచ్చి పోటం మంచిది కాదా!...మాకు శిక్షేసి మమ్మల్ని జైల్లో తోసెయ్యండి. కాని...కాని...ఆ ముదనష్టపు సచ్చినోళ్లను మాత్రం కత్తుల్తో, సీల్చి, సీల్చి పిస్తోల్తో, కాల్చికాల్చి...” క్రమంగా ఆవేశం పెరగ్గా డ్రైవరు భళ్ళుమని ఏడ్చేసింది!

ఎస్. ఐ. నాలుగైదు క్షణాలు తల వంచుకుని ఉండిపోయాడు. అన్నాడు: “చెక్‌పోస్టు కాడెందుకు మాయజేసినరు?”

“చెక్‌పోస్టు కాడ బాబు మామిద్దరీ ఆడోళ్లమని పసిగట్టేసినాడు.”

“సోంపేట ఎందుకాగలేదు? మా వోళ్లు రచ్చించేవోళ్ళుగదా!”

హఠాత్తుగా క్లీనరు కల్పించుకుని అంది: “ఆ హడావుడిలో మేము ఎట్లాగోట్లా విశాఖపట్నం వెళ్ళి పడాలనుకున్నాము. తోచింది చేసాము. మమ్మల్ని రక్షించబడాలనుకుంటే ఇప్పుడు రక్షించకూడదా?”

అని రెండు క్షణాలాగి, ఇంచుమించు ఏడుస్తున్న స్వరంతో గబగబా ముందుకు వచ్చి ఎస్. ఐ. చేతులు పట్టుకుని ఆమె అంది: “ఇన్‌స్పెక్టర్‌గారూ! మాకు తల్లయినా తండ్రయినా మీరే. మమ్మల్ని రక్షించండి. మేమే పాపం ఎరగం. కనీసం ముందు మమ్మల్ని మా వాళ్ళతో కలపండి” మరు క్షణంలో భళ్ళున ఏడ్చేసింది.

నాలుగైదు నిముషాలు గడిచాయి. ఎస్. ఐ. ఒక నిశ్చయానికి వచ్చినట్టున్నాడు. లేచి, దగ్గర కెళ్ళి, వాళ్ళిద్దరి భుజాల మీద చేతులు వేసి, “అమ్మా! మీకేటి భయం లేదు. మిమ్మల్ని మీవోళ్ళకప్పగిస్తాను గదా. మీరు ఏడ్వకుండండి” అన్నాడు.

మరుక్షణం వాళ్ళిద్దరికీ తన ఇంట్లో భోజనాదికాలకు ఏర్పాట్లు చేయించాడు. చుట్టుపట్ల అన్ని స్టేషన్లకూ మెస్సేజీ పంపించాడు.

ఆ తర్వాత చుట్టుపట్ల సోంపేట, టెక్కలి వస్తైరా వూళ్ళ పోలీసు వాహనాలు వచ్చి వాలాయి.

* * *

ఇంకో అరగంట తర్వాత ఇన్‌స్పెక్టర్లందరూ కారణాన్ని తీక్షణంగా చర్చిస్తున్నారు. వాళ్ళ చర్చాంశమేమిటంటే, వీళ్ళు చెప్పింది నిజమైతే, వీళ్ళు తమ నేరాల్నుంచి ఏ విధంగా ‘రక్షించబడగలరు?’ అనేది. మానవతా దృక్పథం ఆధారంగా చర్చ సాగేట్టు సారథ్యం వహిస్తున్నవాడు ఎస్. ఐ. సాకరాజా. *



ఫోటో — శ్రమ ఫలితం దక్కేదెప్పుడు